క్లుప్తంగా

రైతుకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కొఠారు



కట్టా నాగరాజుకు రూ. 25 వేల చెక్కు అందిస్తున్న కామిరెడ్డి నాని తదితరులు

దెందులూరు: కష్టకాలంలో ఉన్న రైతుకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రూ. 25 వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. దెందులూరులో యాదవ పేటకు చెందిన కట్టా నాగరాజు ఎడ్ల బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అతని రెండు ఎద్దులు మరణించాయి. దీంతో జీవనోపాధిని కోల్పోయి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొఠారు నాగరాజుకు రూ. 25 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ నగదును వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని శుక్రవారం శ్రీరామవరంలోని ఆయన కార్యాలయంలో రైతుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మండల యువజన విభాగ అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

నేడు జోగన్నపాలెం నుంచి భారీ బైక్ ర్యాలీ

దెందులూరు: జోగన్నపాలెం వంతెన నుంచి శనివారం సాయంత్రం 4.30 గంటలకు వైఎస్సార్ సీపీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం 4.30 గంటలకు జోగన్నపాలెం వంతెన నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ యందూరు జగనన్న కాలనీ వరకు కొనసాగుతుందని వివరించారు.

నేడు ఎమ్మెల్యే కొఠారు పర్యటన ఇలా..

ఏలూరు రూరల్ : ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఏలూరు రూరల్ గ్రామాల్లో శనివారం పర్యటించనున్నారని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాస రాజు తెలిపారు. ఉదయం 9.30గంలకు చాటపర్రు 1వ వార్డులో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్ల ప్రారంభిస్తారని, ప్రధాన గ్రామంలో శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేస్తారని పేర్కొన్నారు. మొండికోడు గ్రామంలో సుమారు రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రహరీ, జంబోషెడ్డును ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం జగనన్న చేయూత లబ్ధిదారుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు.

దేవుని ఆరాధించడం మంచి జీవనమార్గం



భీమడోలులో ఫాదర్ జోబి తదితరులు

భీమడోలు: దేవుని ఆరాధించడం, స్తుతించడం మంచి జీవితానికి మార్గమని, ప్రతి విశ్వాసి శాంతి, సహనం వంటి సుగుణాలు కలిగి ఉండాలని ఆంధ్ర, తెలంగాణ రీజనల్ సుపీరియర్ ఫాదర్ జోబి అన్నారు. భీమడోలు ఆరోగ్య మాతా దేవాలయంలోని ఆర్‌సీఎం చర్చి పదవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విచారణ పరిధిలోని క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం రీజనల్ సుపీరియల్ ఫాదర్ జోబి దివ్య పూజాబలిని సమర్పించారు. అనంతరం 10 గ్రామాలకు చెందిన భక్తులు తరలి వచ్చి ఆయన దీవెనలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఇంజమాల్, భీమడోలు విచారణకర్త ఫాదర్ షింటో, డీపాల్ ప్రిన్సిపల్ నెల్సన్, డైరెక్టర్లు జింటో, జోషి, కన్యస్త్రీలు, విన్సెంట్ డీపాల్ సొసైటీ సభ్యులు, పెద్దలు, మరియదళ సభ్యులు, జీసస్ యూత్, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

పెదవేగి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చినతిరుపతికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు వైఎస్సార్ సీపీ నాయకులు సప్పా మోహన మురళి ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఏలూరు తూర్పు వీధి సాయిబాబా గుడి దగ్గర నుంచి చిన్న తిరుపతి వరకు కాలి నడకన వెళ్లే భక్తులకు శుక్రవారం పెదవేగి మండలం సీతారామపురం డాక్టర్ వైఎస్సార్ జగనన్న బస్టాండ్ ప్రాంగణంలో సుమారు 1,500 మందికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందించారు.

వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు



స్వామి వారికి పూజలు చేస్తున్న ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దంపతులు

భీమడోలు: గుండుగొలనులోని దేవదాయధర్మశాఖ పరిధిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రవణం నక్షత్రం పురస్కరించుకుని స్వామి వారికి క్షీరాభిషేకం చేసారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వగ్వాల మీనాకుమారి అచ్యుతరామారావు ఆధ్వర్యంలో మహాశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో వంశీ, ఎన్‌ఆర్‌ఐ వగ్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శైవక్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ

- బలివేలో తిరునాళ్లలో మార్మోగిన శివనామస్మరణ
- భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు
- దాతల సాయంతో అన్నసమారాధనలు, సేవా కార్యక్రమాలు



బలివే వద్ద ఏర్పాటు చేసిన జల్లు స్నానం



మహాశివరాత్రి సందర్భంగా బలివేలో పోటెత్తిన భక్త జన సందోహం



భీమడోలు: భీమేశ్వర స్వామికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు



భీమడోలు: గుండుగొలనులో భక్తుల పూజలందుకుంటున్న భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వారు



నిడమర్రు: మందలపర్రు పంచాయతన క్షేత్రంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



బలివే రామలింగేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



శివరాత్రికి బలివేకి వచ్చే భక్తులకు ఎమ్మెల్యే కొఠారు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన



పెదపాడు: శివాలయంలో పూజలు



దెందులూరు : విశేషాలంకరణలో స్వామివారు



నిడమర్రు: మందలపర్రు పంచాయతన క్షేత్రంలో రుద్రాభిషేకం పూజల్లో పాల్గొన్న టీడీడీ బోర్డు సభ్యులు గాదిరాజు దంపతులు

పెదవేగి : మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.తెల్లవారు జామునుంచే భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు వెళ్లి శివునికి పూజలు, అభిషేకాలు చేశారు. శైవక్షేత్రాలవద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లుచేశాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం బలివే రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు మూడు లక్షలకు పైగా భక్తులు తరలివచ్చారు. మండలంలోని విజయరాయి శివారు బలివేలో శుక్రవారం వేకువ జాము 2 గంటలకి బలివే రామలింగేశ్వరస్వామికి ఆలయ అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. పశ్చిమ, కృష్ణా జిల్లాల నుంచి భారీగా తరలివెళ్లిన భక్తులు స్వామి వారి దర్శనానికి గంటల తరబడి క్యూ కట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు తమ కుటుంబంలో మరణించినవారికి పిండ ప్రదానం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి బలివే శివాలయాన్ని సందర్శించి క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని, లింగాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 50 వేల మంది భక్తులకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అధ్వర్యంలో 50 వేల మందికి అన్నదానం ఏర్పాటుతోపాటు చక్కెర పొంగళి, పులిహోర, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భక్తులకు యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉచితంగా, మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేశారు. మండలంలోని పెదవేగి, విజయరాయి, కొప్పాక, వంగూరు, రామశింగవరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, పెదవేగి జెడ్పీటీసీ పి విజయ్‌బాబు, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, పెదవేగి ఎంపీపీ తాతా రమ్యకుమార్, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, విజయరాయి సర్పంచ్ గొట్టాపు కృష్ణవేణి, నాయకులు పులగం వేణుగోపాలరెడ్డి, ఆళ్ళ చంద్రశేఖరరెడ్డి, రెడ్డెం శ్రీనివాసరెడ్డి, పర్వతనేని కృష్ణారావు, బొద్దు సతీష్, కేశన సతీష్, కూచిపూడి భాస్కరరావు, లేగల శివ, ఉక్కుర్తి నాగేశ్వరరావు, విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ, దేవళ్ళరాజు రాజశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా వేడుకలు

పెదపాడు: మహాశివరాత్రి ఉత్సవాలు పెదపాడులో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారిని సుందరంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. పెదపాడు, రాజుపేట, వసంతవాడ, వట్లూరు, అప్పనవీడు గ్రామాల్లోని శివాయాల్లో భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

చల్లచింతలపూడి మేధా దక్షిణామూర్తి స్వామి ఆలయంలో..

దెందులూరు : చల్ల చింతలపూడి గ్రామంలో స్వయంభువుగా వెలసిన దక్షిణ చిన్న కాశీగా పేరుపొందిన మేధా దక్షిణామూర్తి స్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శుక్రవారం నుండి 12వ తేదీ వరకు ఐదు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

గణపవరం: ప్రసిద్ధ గణపవరం సువర్ణేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు భారీగా బారులు తీరారు. ఆలయ కమిటీ చైర్మన్ కూసంపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు వసతులు కల్పించారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సరిపల్లె, పిప్పర, కేశవరం, కొందేపాడు, మొయ్యేరు, కోమర్రు, కాశిపాడు, చిలకంపాడు, వల్లూరు, అర్ధవరం తదితర గ్రామాలలలో శివాలయాల వద్ద భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు చేశారు.

మందలపర్రు పంచాయతన క్షేత్రంలో..

నిడమర్రు: బువ్వనపల్లి ఉమా మార్కండేశ్వరస్వామి ఆలయంలో, మందలపర్రు పంచాయితన క్షేత్రంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాలల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వైసీపీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేశ్వర, ఆలయ చైర్మన్‌లు అలుమోలు అంతిర్వేది, సంకు పుల్లయ్య, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘువులు, కాపునాడు అధ్యక్షుడు సంకు కొండలరావు నాయుడు, కొరుపోలు అప్పారావు తదితరులున్నారు.

శివోహం..

భీమడోలు: మండలంలోని స్వయంభువుగా వెలిసిన పోలసానిపల్లిలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, అంబర్‌పేటలోని పార్వతీ సమేత ఉమారామలింగేశ్వర స్వామి, భీమడోలులోని పార్వతీ సమేత భీమేశ్వర స్వామి, గుండుగొలనులోని భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి, పూళ్లలోని సకలేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను పువ్వులతో సుందరంగా అలంకరించి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు. గుండుగొలనులో భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి ఆలయంలో స్వామి వార్లకు విశేషంగా పంచామృత నవరస ఫలాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. స్పటిక లింగ దర్శనం చేసిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు. పాత అంబర్‌పేటలో స్వయంభువుగా వెలిసిన పార్వతీ సమేత ఉమారామలింగేశ్వర స్వామిని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఉత్సవ కమిటీ నిర్వాహకులు చింతా శ్రీరామచంద్రమూర్తి, ప్రజాప్రతినిధులు స్వామి వార్లను దర్శించుకుని పూజలు చేసారు.

ఓం నమ:శివాయ..

ఉంగుటూరు: ఓం నమ:శివాయ పంచాక్షరి మంత్రంతో శివాలయాలు మార్మోగాయి. ఉంగుటూరు, కంసాలిగుంట, కై కరం, బాదంపూడి, చేబ్రోలు, నారాయణపురం, రాచూరు, గొల్లగూడెం, నాచుగుంట, చింతాయిగూడెం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు వేకువజామునుంచి స్వామివారి దర్శనం చేసుకుని తరించారు.

మందపల్రురులో టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు పూజలు

నిడమర్రు: మందలపర్రు గ్రామంలో ఉమానీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ కేంద్ర కమిటీ సభ్యుడు గాదిరాజు వెంకటసుబ్బరాజు దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం వేకువ జాము నుంచి శనివారం వేకువ జామువరకూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలకంఠేశ్వరునికి మహారుద్రాభిషేకం, బిళ్వసహస్రనామార్చన, అమ్మవారికి సహస్రకుంకమార్చన, నవగ్రహ , రుద్ర హోమాలు నిర్వహించారు. సుబ్బరాజు దంపతులతో శివపార్వతి కల్యాణం జరిపించారు. లింగోద్భవ సమయంలో విశేష అభిషేకాలు చేశారు. అన్నసమారాధనలో సుమారు 12 వేల మంది పాల్గొని ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముదునూరి త్రివేణి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సరిపల్లి శంకరం, ముదునూరి రాము, ఇందుకూరి సూర్య నారాయణ రాజు తదితరులున్నారు.

ప్రజారంజకంగా సీఎం జగన్ ఐదేళ్ల పాలన



గణపవరంలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్లపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలిచిందని, అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలంలో రూ. 2కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపవరం, కొందేపాడు, అప్పనపేట తదితర గ్రామాల్లో నిర్వహించిన సభలలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కొందేపాడులో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేద ప్రజలకు అండగా అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజల కుటుంబ పరిస్థితులను, జీవన ప్రమాణాలను మెరుగుపరచిందని, కుటుంబంలోని ప్రతి మహిళా స్వయం సమృద్ధి సాధించారని అన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని, పువచ్చనేతలు, పచ్చమీడియాకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదని, కేవలం ప్రభుత్వంపై విషం చిమ్మడమే ఏకైక అజెండాగా అవి పని చేస్తున్నాయని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలు పెత్తందార్లకు, పేదలకు మధ్య జరిగే యుద్ధమని ఈ పోరులో పేదలంతా జగనన్నను అండగా నిలవాలని కోరారు.అనంతరం పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కొందేపాడు లో రూ.54 లక్షలతో నిర్మించనున్న లక్ష్మణేశ్వరస్వామి ఆలయానికి శంకుస్థాపన చేశారు. అప్పనపేటలో రూ.54 లక్షలతో నిర్మించిన పంప్‌హౌస్, పైపులైనులకు ప్రారంభోత్సవం చేశారు. గణపవరం పంచాయతీ వద్ద రూ.25 లక్షలతో నిర్మించే షాపింగ్ కాంప్లెక్‌కు, రూ.10 లక్షలతో నిర్మించనున్న మంచినీటి చెరువు ప్రహరీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కులంబీపేటలో నిర్మించిన సీసీ రోడ్డును, గణపవరం సచివాలయం-3న పరిధిలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బీకే భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, వైస్ ఎంపీపీ సలాది దుర్గా రత్నకుమారి, పిప్పర గ్రూపు ఆలయాల ఈవో సంధ్యారాణి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శీతాలం పుల్లయ్యానాయుడు, వీరలక్ష్మి, నూకారపు సుధాకర్, మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి,గాతల సుజాత, నూకారపు సుధాకర్, శీతాలం వీరలక్ష్మి, పుల్లయ్యానాయుడు, ఎంపీడీవో ప్రభాకరరావు, మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు పని చేయాలి



వైఎస్సార్ సీపీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న పుప్పాల కార్తీక్

భీమడోలు: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులంతా యుద్ధ సైనికుల్లా పని చేయాలని ఆపార్టీ మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్ అన్నారు. ఎన్నికల శంఖారావం పేరిట ఈనెల 10వ తేదీ ఆదివారం తలపెట్టిన భారీ మోటార్ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం భీమడోలు, గుండుగొలను, పూళ్లలో సమావేశాలను నిర్వహించారు. గుండుగొలనులో గ్రామ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుప్పాల కార్తీక్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును గెలిపించేందుకు బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సిద్ధం కావాలని కోరారు. మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా మాట్లాడుతూ ఈనెల 10న కొల్లేరు గ్రామం మల్లవరంలో బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని, పూళ్ల పంచా యతీ శివారు ఎంఎంపురంలో ముగుస్తుందన్నారు. పార్టీ శ్రేణులంతా భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జహీర్, వార్డు సభ్యుడు గొటికల మురళీ పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ పంచాయతీ ఉద్యోగి మృతి

ఉంగుటూరు: కై కరం గ్రామ పంచాయతీలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న మద్దే శేషుబాబు (61) శుక్రవారం తెల్లారుజాము 2.30 గంటల సమయంలో కన్నుమూశారు. ఈనెల 4వ తేదీ సాయంత్రం పంచాయతీలో విధి నిర్వహణ పూర్తయిన తరువాత మోటారుసైకిల్‌పై తాడేపల్లిగూడెం ఇంటికి వెళుతుండగా జాతీయ రహదారిపై కై కరం శివారుల్లో సోమా కంపెనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. అదేరోజు రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో భార్యకుమారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. శేషుబాబు కైకరం, చేబ్రోలు, యర్రమిల్లిపాడు తదితర గ్రామ పంచాయతీల్లో పనిచేశారు. తోటి ఉద్యోగులు తాడేపల్లిగూడెంలో ఆయన మృతిదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కై కరం పంచాయతీ సెక్రటరీ ఎన్‌వీయస్ నాగేంద్రకుమార్, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సర్పంచి శలగల గోపి తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. శేషుబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంక్షేమ పథకాలతోనే ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు



నిడమర్రు: క్రొవ్విడిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ నాని, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి



ఉంగుటూరు: కైకరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నిడమర్రు: సంక్షేమ పథకాలతోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని మాజీ ఎంపీపీ, క్రొవ్విడి గ్రామ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు బేతు నాని అన్నారు. శుక్రవారం క్రొవ్విడిలో ఆయన కార్యకర్తలను సమన్వయం చేస్తూ నాని ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఓటర్లు మద్దతు తెలపాలంటూ ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, పార్టీ అధ్యక్షులు ధనుకొండ బుజ్జి, సర్పంచ్ దాసే ఝాన్సీ, ఎండీ షకీల్ రెహమన్, కన్నబాబు, గాదే శంకరం, పెద్దబ్బులు, ఎండీ సలీమ్ ఉన్నారు. నిడమర్రులో మాజీ సొసైటీ అధ్యక్షులు, నిడమర్రు వైఎస్సార్ సీపీ పరిశీలికలు నిమ్మల రాము గ్రామంలో ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆర్‌బీకే మండల చైర్మన్ పోలిశెట్టి రమేష్, సర్పంచ్ పొట్నూరి ఉమా, ఎలిశెట్టి మురళి, గుడిసే జాన్, దూసనపూడి సత్యనారాయణ, అంబటి సంజీవరావు, పతివాడ శ్రీను తదితరులున్నారు.

చేబ్రోలు, కైకరంలో ప్రచారం

ఉంగుటూరు: రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు శుక్రవారం కై కరం, చేబ్రోలు గ్రామాల్లో ప్రచారం చేశారు. చేబ్రోలులో సొసైటీ చైర్మన్ యెలిశెట్టి పాపారావు బాబ్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి, ఎంపీటీసీ రాయి లక్ష్మి పాల్గొన్నారు. కైకరంలో నిర్వహించిన ప్రచారంలో పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి



పెదవేగిలో ఉపాధ్యాయినులకు సత్కారం

గణపవరం: మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడితేనే సమాజం ప్రగతిపథంలో నిలుస్తుందని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా కాలేజీలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కళాశాలలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థినుల తల్లులను కాలేజి సిబ్బంది ఘనంగా సన్మానించారు. గణపవరం పీహెచ్‌సీలో వైద్యాధికారిణి కిరణ్మయిని, మహిళా సిబ్బందిని ఆస్పత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మహిళల ప్రగతి అమోఘం

పెదవేగి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పెదవేగి మండల కేంద్ర యూటీఎఫ్ కేంద్ర కార్యాలయంలో పెదవేగి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండలంలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయునిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాతా రమ్య శ్రీవాణి హాజరవ్వగా, విశిష్ట అతిథులుగా పెదవేగి మండలం విద్యాశాఖ అధికారి సీహెచ్ బుధవ్యాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ప్రతి మాతృమూర్తిని సత్కరించడం విశేషం. యూటీఎఫ్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్, ముస్తఫా ఆలీ, రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి, మండల ప్రధాన కార్యదర్శి పి వెంకటరమణ హాజరయ్యారు.